జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com




*** మీకోసంలో కలెక్టర్‌కు ఫిర్యాదు * పట్టించుకోని మండల అధికారులు * అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు**

# ప్రభుత్వ భూమి.. కబ్జా

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 (వార్త):** ప్రభుత్వం భూములు కబ్జాకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని.. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పలుమార్లు జిల్లా అధికారులు హెచ్చరికలు చేస్తున్నా.. వాటిని కొందరు మండల అధికారులు బేఖాతరు చేస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు. ఈ ఆక్రమణలపై కొందరు అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోకపోవడం పట్ల వారి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంతబొమ్మాళి మండలంలోని బోరుభద్ర గ్రామ సచివాలయం ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 250లో సుమారు 40 సెంట్లు భూమిని గ్రామానికి చెందిన గుడ్ల వైకుంఠరావు ఆక్రమించేశాడు. సచివాలయానికి సంబంధించిన ఉపాధి హామీ నేమ్ బోర్డును విరగగొట్టి అధికార పార్టీ అండతో దర్జాగా కబ్జా చేశాడు. ఆ స్థలంలో నీలగిరి మొక్కలను నాటి చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఇదంతా రెవెన్యూ, గ్రామసచివాలయ ఉద్యోగుల కళ్ల ముందు జరిగిన ఏమి పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమి సుమారు రూ. కోటి విలువ ఉంటుంది. ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఈనెల 23న శ్రీకాకుళం జడ్పీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు గ్రామానికి చెందిన చింతాడ చిన్నారావు ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకూ ఈ ఫిర్యాదుపై ఎటువంటి విచారణ జరగకపోవడం గమనార్హం. దీనిపై తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌ను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా ఫిర్యాదు వచ్చిందని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.



# సిక్కోలులో.. గోవు ఘోష.. విను గోవింద

*** బలగ శివాలయం వద్ద గోమాతకు పూజలు * బీజేపీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం * అన్యమతస్థులను టీటీడీ చైర్మన్‌గా నియామకాన్ని అడ్డుకుంది బీజేపీయే * లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం హిందువుల మనోభావాన్ని దెబ్బతీయడమే * అన్యమతస్థులు వెంకటేశ్వస్వామిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే * గత వైసీపీ ప్రభుత్వం.. హిందూ వ్యతిరేక ప్రభుత్వం * బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు**

**శ్రీకాకుళం, సెప్టెంబరు 29 (వార్త):** రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా విభాగం ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళం నగరంలోని బలగ మెట్టు వద్ద ఉన్న శివాలయం ఆవరణలో గోవు ఘోష విను గోవిందా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గోమాతకు బీజేపీ నాయకులు పూజలు చేశారు. గో పంచకంతో ఆలయాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అన్యమతస్తులను టీటీడీ చైర్మన్‌గా నియమించిన నాడే బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకిస్తూ దేవాలయాలు వద్ద సంతకాలు సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో గవర్నర్‌కు సేకరించిన సంతకాలను అందజేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడడం దారుణమని, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఈవిషయమై ఇటీవల సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారని తెలిపారు. నెయ్యి కల్తీ విషయమై అత్యున్నత ప్రమాణాలు కలిగిన ... మిగతా 2లో





పలాస కాశీబుగ్గ ఆర్టీసీ కాంప్లెక్స్


శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ (ఫైల్)


టెక్కలి.. ఆర్టీసీ కాంప్లెక్స్

✳ జిల్లాలో శిథిలావస్థకు చేరిన ఆర్టీసీ కాంప్లెక్స్‌లు ✳ ప్రమాదపు అంచున ప్రయాణికులు ✳ పాత భవనాల్లోనే కాంప్లెక్స్ నిర్వహణ ✳ అధికారులకు ఆదాయంపై ఉన్న భద్రతపై లేదన్న విమర్శలు


టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ భవనం శ్లాబ్..








**టెక్కలి, సెప్టెంబర్ 29 (వార్త):** జిల్లాలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లు శిథిలావస్థకు చేరాయి. పెచ్చులూడిన శ్లాబ్‌లు, పగిలిన పిల్లర్లతో ప్రయాణికులకు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కాంప్లెక్స్‌లోపల ఉండే కన్నా బయట ఉండడమే మేలు అని ప్రయాణికులు భావిస్తున్నారంటే బస్టాండు భవనాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంతో పాటు నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, పాతపట్నం, తదితర ప్రాంతాల్లోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లు నిర్మించి ఏళ్లు గడుస్తుండడంతో కూలే దశకు చేరుకున్నాయి. వాటిని పైపై మరమ్మతులు చేయిస్తున్నారే తప్ప శాశ్వత భవనాలు నిర్మాణానికి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడం లేదు. అలాగే శ్రీకాకుళంలోని రెండు డిపోలు, టెక్కలి, పలాస డిపోలదీ అదే పరిస్థితి. శిథిల భవనాల్లోనే ఆర్టీసీ సిబ్బంది బస్సులను బిక్కుబిక్కుమంటూ భవనాలు మరమ్మతులు చేస్తున్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ మరీ అధ్వానంగా ఉంది. వర్షం పడితే కాంప్లెక్స్ ఆవరణ జలమయమవుతోంది. మురుగునీరు, వర్షపు నీరు కలిసిపోయి దుర్వాసన వస్తోంది. దీంతో వర్షం పడే సమయంలో కాంప్లెక్స్‌లోకి వెళ్లేందుకు ప్రయాణికులు నానావస్థలు పడుతున్నారు. వర్షం పడే సమయంలో కాంప్లెక్స్‌లోపల వేలాది రూపాయలు చెల్లించి షాపులు దక్కించుకున్న వ్యాపారులు.. వ్యాపారాలు జరగక అప్పులపాలవుతున్నారు. ఆర్టీసీ అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై ఉండడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

**టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ మరీ అధ్వాన్నం..**

నిత్యం రద్దీగా ఉండే టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ కూలే దశకు చేరుకుంది. ఈ కాంప్లెక్స్ ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రయాణికులు వేచి ఉండే ప్రదేశం మీదనే స్లాబ్ పెచ్చులు పడుతుండడంతో పలువురు గాయాలపాలయ్యారు. పిల్లర్లు సైతం పగుళ్లు ఇచ్చి భవనం సైతం శిథిలావస్థకు చేరింది. ఇప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. టెక్కలి ఆర్టీసీ డిపోలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పరిశీలించి పూర్తిస్థాయిలో అధునాతన ఆర్టీసీ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పలాస, కాశీబుగ్గ ఆర్టీసీ కాంప్లెక్స్, డిపోలు సైతం శిథిలావస్థకు చేరాయి. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ గ్రామ శివారులో ఉండడం వల్ల ప్రయాణికులకు అక్కడికి వెళ్లి బస్సు ఎక్కేందుకు ఆసక్తి కనబరచడం లేదు. నిత్యం రద్దీగా ఉన్న నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ భవనం సైతం బీటలు వారాయి. మరికొన్ని ఆర్టీసీ కాంప్లెక్స్‌లదీ ఇదే పరిస్థితి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ కాంప్లెక్స్ భవనాలు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సిక్కోలులో గోవు ఘోష.. విను గోవింద

(మొదటి పేజీ తరువాయి)

ల్యాబ్ ద్వారా ఇది నిరూపితమైందని తెలిపారు. దీనికి వైసీపీ నాయకులు సమాధానం చెప్పకుండా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ నాటకానికి తెరలేపి అన్ని దేవాలయాలకు వెళ్ళి పూజలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గో పంచకంతో గుడులు శుభ్రం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం ఆదివారం గో పంచకంతో గుడులు శుభ్రం చేశామని చెప్పారు. అన్యమతస్థుడైన జగన్మోహనరెడ్డి వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనన్నారు. భగవంతుని పట్ల నమ్మకం నిజంగా ఉంటే డిక్లరేషన్ ఇచ్చి వెళ్ళడానికి మీకున్న సమస్య ఏమిటని ప్రశ్నించారు. హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సందర్భాల్లో హిందువుల దేవాలయాలపై దాడులు, విగ్రహాలు ధ్వంసం, రథాలు తగలబెట్టిన వైనంపై స్పందించలేదన్నారు. కిసాన్ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సీపాన కృష్ణ మూర్తి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ కల్తీ నెయ్యి వాడకంపై సిట్ దర్యాప్తు చేస్తుందని, త్వరలో నిజాలు బయటకు వస్తాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హిందూ వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జీ, శవ్వాన ఉమామహేశ్వరి, జాతీయ కౌన్సిల్ సభ్యులు చల్లా వెంకటేశ్వరావు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చింతాడ మల్లేష్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేడాడ సూర్యకుమారి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శులు రాజువెంకట్ గుజ్జాల, బైపల్లె రాజేశ్వరి, పూజారి చల్లయ్య, ఆర్టీఐ సెల్ కన్వీనర్ బెండి ప్రసాద్, భవన నిర్మాణ కార్మికుల సెల్ కన్వీనర్ గురుగుబెల్లి రాజు, చంద్రరావు. ప్రవీణ్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



- ✳ బీదలను సంక్షేమంతో ఆదుకున్నారు
- ✳ ఐదేళ్లు అద్భుతమైన పాలన అందించారు
- ✳ తిరుమల పవిత్రతను కాపాడారు
- ✳ ఎటువంటి వివాదాలు లేకుండా పాలించారు
- ✳ కానీ, నేడు జగనన్న తిరుమలకు రాకుండా అడ్డంకులు
- ✳ జగనన్నపై ఉద్దేశ పూర్వకంగా రాజకీయ కుట్ర
- ✳ నిశితంగా గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు
- ✳ డిక్లరేషన్ అంటూ దబాయింపు
- ✳ వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు
- ✳ కుట్రదారుల నిజస్వరూపం వెంకన్నకు ఎరుక
- ✳ కచ్చితంగా అపవిత్రం చేసిన వారు అనుభవిస్తారు
- ✳ వార్త ప్రతినిధితో ఎమ్మెల్సీ నర్తు రామారావు

# హిందువుల మనోభావాలు దెబ్బతీసింది..

# చంద్రబాబే..!



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 29 (వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మతం మానవత్వమేనని స్థానిక శాసనమండలి సభ్యులు నర్తు రామారావు 'వార్త' ప్రతినిధితో ఆదివారం ఫోన్లో తెలిపారు. ఆయన సతీసమేతంగా తిరుమల చేరుకుని వెంకటేశ్వర స్వామి దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలలోని వేద పండితుల ఆశీర్వాదాన్ని అందుకున్నట్టు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళిక ప్రకారం ఉద్దేశపూర్వకంగా జగనన్నను మత కుట్రలో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గడిచిన ఐదేళ్లు అద్భుతమైన పాలనను అందించిన జగనన్నను ఎదుర్కోలేక రాజకీయ కుట్రకు కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పాలనలో మానవత్వాన్ని చూపిస్తూ ఈ దేశంలో ఏ ప్రభుత్వము అమలు చేయని సంక్షేమ పథకాలను బీదలకు అందించారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడంలో వైఫల్యం చెందడంతో ఆ లబ్ధిదారులు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను బాహటంగా వ్యక్తపరుస్తున్నారు. ఈ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరలించేందుకు చంద్రబాబు తన కుటీల బుద్ధిని ప్రదర్శించారని అన్నారు. స్వామి ప్రసాదం విషయంలో అపవిత్రం ఎవరు చేశారో వారిని కఠినంగా శిక్షించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్టు రామారావు చెప్పారు. అధికారం కోసం దేవుడిని మోసం చేసే స్థాయికి చంద్రబాబు సాహసించారని ఆయన అన్నారు. అపచారాలు, వెన్నుపోట్లు చంద్రబాబు సంస్కృతి అని... సంక్షేమం, సహాయం జగనన్న విధానమని తెలిపారు. పాలన పగ్గాలు చేపట్టే వంద రోజుల్లోనే దేశంలో ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి ప్రవర్తించారని అన్నారు. గతంలో కూడా వివిధ సందర్భాలలో తిరుమల తిరుపతి దేవస్థానం పై చంద్రబాబు అవాకులు చవాకులు పేల్చారని తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా ఈ వివాదాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారని, పాప పుణ్యాల బాధ్యత స్వామి చూసుకుంటారని నమ్మకంతో



ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. జగనన్న తిరుమల దర్శనానికి వస్తున్నారని ప్రకటించిన అప్పటినుంచి చంద్రబాబుకు ఆందోళన పట్టుకుందని, ఎలాగైనా ఆయనను నిలుపు చేయాలని రకరకాల ప్రయత్నాలు చేశారన్నారు. ప్రశాంతంగా ఉన్న తిరుపతిలో లేనిపోని పోలీసు ఆంక్షలు కలిగించి మతపరమైన సున్నితమైనటువంటి అంశాలను తెరమీదకు తీసుకువచ్చి మరోసారి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించారు. నా పర్యటన వల్లే ప్రజలకు భక్తులకు వైకాపా కార్యకర్తలకు ఇబ్బందులు ఏర్పడతాయి అని గ్రహించి జగనన్న ఈ పర్యటన తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. దానిని మానవత్వంతో చూడకుండా అందులో కూడా రాజకీయాన్ని వెతికి డిక్లరేషన్ అనే అంశాన్ని ప్రచారంలోకి తీసుకువచ్చి రాజకీయాలను ఇంకా చంద్రబాబు దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఈ కుట్రలో భాగస్వామి అయిన వారికి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో స్వామి పేరు మీద రాజకీయాలు చేసే వారికి మునుగడ ఉండకుండా స్వామి భవిష్యత్తులో సందేశం ఇవ్వాలని మనస్ఫూర్తిగా వేడుకున్నట్టు తెలిపారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





# ఆధ్యాత్మిక రథసారధి..
# లక్ష్మణరావు



- యువజన సంఘ నేతగా యువతకు స్ఫూర్తి
- నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- యువతలో భక్తి భావం పెంపొందించేందుకు కృషి
- అష్టాదశ అమ్మవారు విగ్రహాలతో దసరా ఉత్సవాలకు సన్నాహం

**టెక్కలి, సెప్టెంబర్ 29 (వార్త):**

కలియుగ ప్రభావంతో యువతలో పెరుగుతున్న ప్రాశ్చాత్త ధోరణి నేపథ్యంలో ఒకవైపు వివేకానందుని ఆలోచనలతో ముందుకు వెళుతూ మరోవైపు ఆధ్యాత్మిక సంపదను భావితరాలకు అందించే ఉన్నత ఆశయంతో జనపాన లక్ష్మణ రెడ్డి ముందుకెళు న్నారు. తను చేసేది చిరు వ్యాపారమైనప్పటికీ పెద్దపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. విజయదశమికి హెూమాలు పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, శివరాత్రికి మహా లింగార్చన తో పాటు రుద్రాభిషేకాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికంగా లక్ష్మణ రెడ్డి ముందుకెళ్తున్నారు అంతేకాకుండా వివేకానందుని ఆశయాలు యువతలో పెంపొందించేందుకు యువజన సంఘం స్థాపించి నిత్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనపాన లక్ష్మణ రెడ్డిపై 'వార్త ప్రత్యేక కథనం.

టెక్కలి పట్టణానికి చెందిన భవాని స్వీట్స్ అధినేత జనపన లక్ష్మణ్ రెడ్డి నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు యువతకు ఆదర్శవంతంగా నిలుస్తూ యువజన సంఘ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు గత పదేళ్లగా పట్నంలో విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మొదట పట్టుమహాదేవి కోనేరు ప్రాంగణంలో విజయదశమి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు అనంతరం గత మూడు ఏళ్లగా ఆర్టీసీ కాంప్లెక్స్ లో అతిపెద్ద విజయదశమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఈ ఏడాది ఇదే ప్రాంగణంలో అష్టాదశ అమ్మవార్లను ప్రతిష్టించి అత్యంత వైభవంగా పూజలు నిర్వహించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ప్రతి ఏడాది ఈ విజయదశమి వేడుకల్లో చండీయాగం దీపారాధన తోపాటు విశేష పూజలు నిర్వహించడంతో పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకుంటారు.. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడానికి లక్ష్మణ్ రెడ్డి సిద్ధమయ్యారు. ఆధ్యాత్మికవేత్తలు అంటే మెడలో కండువా నుదుటిని బొట్టు పెట్టుకొని స్వామీజీలుగా చలామణి అవడం కాదు.. చిరు వ్యాపారం చేసుకుంటున్నా సాదాసీదా వ్యక్తిగానే తిరుగుతూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న లక్ష్మణ రెడ్డి కి పలు హిందూధర్మిక సంస్థలు అభినందిస్తున్నాయి. మనసులో భక్తి భావంతో హిందూ భావజాలాన్ని భక్తి భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న లక్ష్మణ రెడ్డి అభినందనీయుడు.

## మట్టి లింగాలతో మహాశివరాత్రి..

లక్ష్మణ్ రెడ్డి మహాశివరాత్రి మహెూత్సవాలు కూడా గత పదిహేళ్లుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మట్టి మట్టితో మహా శివలింగాలను ఏర్పాటు చేసి మహా రుద్రాభిషేకం విశేష అభిషేక పూజలు ప్రతి శివరాత్రి రోజు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. మహాశివరాత్రి రోజు జాగారం చేస్తే పరం పుణ్యం అని భావించిన లక్ష్మణ రెడ్డి ఈ మహా రుద్రాభిషేకం రాత్రంతా జరిగేలా చర్యలు తీసుకుంటాడు. సహజమైన మట్టితో శివలింగాలు తయారు చేయడంతో ఈ మహాశివరాత్రి పూజలకు విశిష్ట ఉందని చెప్పవచ్చు.

## దీపారాధనకు అధిక ప్రాధ్యానత

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో దీపారాధనకు అత్యంత ప్రాముఖ్యత ఉంటుంది ఈ నేపథ్యంలో లక్ష్మణ రెడ్డి ప్రతి పౌర్ణమికి సంతోషిమాత ఆలయం వద్ద అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు పండు వెన్నెల లో దీపారాధన చేయడం వల్ల కోరిన కోర్కెలు తీరుతాయి అనేది ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పట్నానికి చెందిన మహిళలు పాల్గొన్నారు అంతేకాకుండా విజయదశమి ఉత్సవాల్లో కూడా కార్తీక మాసంలో కూడా దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.




## పెద్ద ఎత్తున అన్నదానం

అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే హిందూ ధర్మ విశిష్టతను చాటిచెప్పుతూ లక్ష్మణ రెడ్డి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటాడు విజయదశమి పూజలు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తుంటారు సుమారు 10,000 మందికి ఇక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## వివేకానందుని స్ఫూర్తితో యువ దినోత్సవం

ఆధ్యాత్మికవేత్తగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న లక్ష్మణ్ రెడ్డి యువతలో మార్పు తెచ్చేందుకు గత రెండేళ్ల కిందట వివేకనంద యువజన సేవా సంఘాన్ని ప్రారంభించారు ఈ సంఘం ద్వారా యువతలో మార్పుకు కార్యక్రమాలు చేపడుతున్నారు ముఖ్యంగా జనవరి 12 యువజన దినోత్సవం రోజున పట్నంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి వివేకనంద ఆశయాలను యువతలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు.

స్వామి వివేకానంద యువజన సేవా సంఘం
Regd No: 344/2022
టెక్కలి
మానవ సేవే..మాధవ సేవ





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## చెత్త సంపద కేంద్రాలు సిద్ధం

సారవకోట, సెప్టెంబర్ 29 (వార్త): అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రతి పంచాయతీ పరిధిలోని ఏర్పాటు చేస్తున్న చెత్త నుంచి సంపద కేంద్రాలను ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. సారవకోట మండలం ప్రధాన గ్రామమైన బుడితిలో అర్ధాంతరంగా నిలిచిపోయిన చెత్త సంపద కేంద్రాన్ని అధికారుల ఆదేశాల మేరకు పనులు పూర్తి చేశారు. దీంతో ప్రారంభంకి సిద్ధం చేసినట్లుగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస తెలిపారు.



## ఛత్తీస్‌గడ్‌లో తెలుగు వారికి
# సామాజిక గుర్తింపు కావాలి

### జగదల్‌పూర్ సభలో పలువురు వక్తలు





సోంపేట, సెప్టెంబర్ 29 (వార్త): ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా నివసిస్తున్న తెలుగు ప్రజలకు సామాజిక గుర్తింపు కావాలని, ఇందుకు ఇక్కడ ప్రభుత్వం సహాయ సహకారాలు ఇవ్వాలని పలువురు వక్తలు కోరారు. చత్తీస్‌గడ్ తెలుగు మహా సంఘం ప్రాంతీయ కార్యవర్గ సమావేశం బస్తర్ జిల్లా జగదల్పూర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్తర్ జిల్లా ఆంధ్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సంఘం అధ్యక్షులు ఎం.జయంతి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చతిస్గడ్ రాష్ట్ర తెలుగు మహా సంఘం అధ్యక్షుడు మురళి స్వాగతోపన్యాసం చేశారు. సంఘం సలహాదారులు మొరుపల్లి బాబురావు, తెలుగు మహా సంఘం ఏర్పాటు గల కారణాలను వాటి ఆవశ్యకతను వివరించారు. బస్తర్ జిల్లా ఆంధ్ర సంఘం కార్యదర్శి కే సుబ్బారావు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంస్థ ఇదివరకు చేపట్టిన కార్యక్రమాలను సభకు వివరించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలు సామాజిక సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో ఎదుగుదల తదితర అంశాలపై మాట్లాడారు. తెలుగు ప్రజలు ప్రవాసాంధ్ర రాష్ట్రాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఐకమత్యంతో పరిష్కరించాలని పిలుపునిచ్చారు. 70 ఏళ్లుగా రాయపూర్, బిలాస్పూర్, జగదల్పూర్, దుర్గ్, ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగువారు జాతులు గుర్తింపు కోసం పోరాడాలని మురళి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న తెలుగు సంఘాలు మరింతగా పురోగతి సాధిస్తాయని పలువురు అన్నారు. తెలుగు ప్రజలు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందాలని భిలాయ్ కేంద్రంగా ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణకు కృషి చేస్తున్న భిలాయ్ తెలుగు సంఘాలను అభినందించారు. ఈ సమావేశంలో భిలాయ్, రాయపూర్, భిలాస్పూర్, జగదల్ పూర్ తదితర ప్రాంతాలకు చెందిన వివిధ తెలుగు సంఘాలు పాల్గొన్నాయి.అంతక ముందు తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## కొండచాకరాపల్లి గ్రామానికి రక్షణ గోడ నిర్మించాలి



వంగర, సెప్టెంబర్ 29 (వార్త): వంగర మండలంలోని కొండ చాకరాపల్లి గ్రామం వద్ద గల సువర్ణ ముఖీ నదిలో ఇసుక రీచ్ ఏర్పాటుకు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తమ గ్రామం వద్ద ముంపు బారి నుండి రక్షణ కొరకు రక్షణ గోడ నిర్మించిన అనంతరం ఇసుక తరలింపు చేపట్టాలని కొండచాకరాపల్లి గ్రామస్తులు ఇటీవలనే జెసికి మొరపెట్టుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్‌ను పదే, పదే విన్నవించుకున్న సంగతి కూడా తెలిసిందే. గ్రామస్తుల విన్నపాన్ని సంబంధిత అధికారులు అమలు చేస్తారా? లేక గ్రామస్తుల విన్నపాన్ని పక్కన పెట్టి ఇసుకను కాంట్రాక్టర్ తరలిస్థారా నన్నది మరి కొద్ది రోజుల్లో తేలనుందన్నది చెప్పక తప్పదు. జేసీ సేతు మాదవ్ ఇటీవల రెండు పర్యాయాలు కొండ చాకరాపల్లి ఇసుకరీచ్‌ను పరిశీలించటానికి వచ్చిన విషయం తెలిసిందే. సువర్ణ ముఖీ నదిలో మడ్డి,మట్టి,ఇసుక (డీ సిల్ట్ )పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు ఆ గ్రామస్తుల సమాచారం మేరకు తెలిసింది. పరిశీలనకు వచ్చిన ఆయన్ని ఆగ్రామస్తులు కలిసి జేసీకి ఈ విషయం వివరించారు.మా గ్రామాని కిరక్షణ కల్పించి ఇసుక తరలింపు చేపట్టాలని వారు ఆయన వద్ద విన్నవించుకొన్నారు.ఈ మేరకు ఆ గ్రాస్థులు ఈ విషయాన్ని వెల్లడించారు. అనంతరం ఇసుక రీచ్‌ను జేసీ పరిశీలించి సువర్ణముఖీనదిలో ప్రస్తుతం ఉన్నటువంటి నీటిప్రవాహం, మడ్డి, మట్టి, ఇసుక వేరు చేసే ప్రక్రియను సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించారు. నదిలో కొంత మేర మట్టి పొరలు ఉన్నందునఇసుక తేలటం లేదని,సేకరించిన ఇసుకలో క్వాలిటీ ఉండటం లేదని ఇక్కడ జేసీకి వివరించిన సంగతి తెలిసిందే. అనంతరం జేసీ సేతుమాధవ్ మడ్డువలస ప్రాజెక్టు అధికారులతో సమీక్షించిన విషయం విధితమే.యంత్రాలు ఉపయోగించి సిల్ట్‌ను తొలగించకూడదని, కూలీలతో తొలగించాలని ప్రభుత్వ ఉత్తర్వుల లో ఉందని ఇరిగేషన్ అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. మరి దీనిపై జిల్లా అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 (వార్త): పరిసరాలు పరిశుభ్రత మనందరి భాధ్యత అని సంతబొమ్మాళి మండల తెలుగు యువత అధ్యక్షులు కుచెట్టి భాను ప్రకాష్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమలో భాగంగా ఆదివారం సంతబొమ్మాళిలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లుతో స్వచ్ఛతా హి సేవా నిర్వహించారు. సంతబొమ్మాళిలో ప్రధాన రహదారి వంశధార కాలువ మధ్యలో ఉపాధి వేతనదారులు, యువత సహకారంతో శుభ్రం చేయించి స్వచ్ఛతా సాగర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువత అధ్యక్షులు మాట్లాడుతూ మనం మన ఇంటిని సుబ్రపరుచుకొనే విదంగా మన గ్రామన్ని కూడా పరిశుభ్రంగా ఉంచు కొనే భాధ్యత మన అందరి పైన ఉందని, స్వచ్ఛతా భారత్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ కొయ్యాన మధు,రేవతిలతో పాటు గ్రామ యువకులు దాచిట్టి తిరుపతిరావు, పంగ షణ్ముఖరావు, ముద్దాడ రాంబాబు, బాలక జోగారావు పాల్గొన్నారు.




## పెద్ద దూగాంలో నూతన బోరు ఏర్పాటు



జలుమూరు, సెప్టెంబర్ 29 (వార్త): జలుమూరు మండలం పెద్దదూగాం పంచాయతీలో ప్రజల అవసరాలకు నూతన బోరును ఏర్పాటు చేశామని సర్పంచ్ తర్ర మాధవి భాస్కర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ బోరును ఏర్పాటు చేశామన్నారు. బోరు ద్వారా వచ్చే నీటిని దుర్వినియోగం చేయరాదన్నారు. బోరును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 24 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్ట్



గార, సెప్టెంబర్ 29 (వార్త): మండలంలోని ఓనె అగ్రహారం గ్రామ పంచాయతీకి చెందిన ఒక వ్యక్తి, మగ్గూరుటులో బెల్ట్ షాప్ ద్వారా మద్యం అమ్ముతున్నాడని తెలుసుకున్న ఎస్సై షేక్ శంకర్ ఆదివారం రాత్రి 24 మద్యం సీసాలతో దాడి చేసి పట్టుకున్నారు. సీసాలతో దొరికిన వ్యక్తిని పోలీసులు వారి కస్టడీలోకి తీసుకున్నారు.

## బీచ్‌లో ఆకలి సినిమా షూటింగ్

గార, సెప్టెంబర్ 29 (వార్త): గార మండలం కళింగపట్నం సముద్ర తీరం వద్ద ఆకలి సినిమా పాటల చిత్రీకరణ కోలాహలంగా జరిగింది. భాగంగా హీరో, హిరోయిన్, ప్రతాప్, స్రవంతి హాసినీలపై ఒక పాట చిత్రీకరణ జరిగింది. నటులు కృష్ణారావు, సనపల అన్నాజీ శంకర్ ఈ షూటింగ్లో పాల్గొన్నారు. చతురదర్శక నిర్మాత గోన అప్పారావు మాట్లాడుతూ పాటల చిత్రీకరణ పూర్తయిందని, త్వరలో ఆడియోను రిలీజ్ చేస్తామని వారు తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి



ఇచ్చాపురం, సెప్టెంబర్ 29, (వార్త): ఈదుపురం బాహుదా వంతెనపై ద్విచక్ర వాహనం ఢీకొని అదే గ్రామానికి చెందిన దేవ బెహేరా( 65) అనే స్వదేశీ మత్స్యకారుడు ఆదివారం జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. వేకువ జామున చేపల వేటకు వెళ్తుండగా అటు వైపు నుంచి వైజాగ్ ట్రైన్ కి వెళ్లేందుకు వేగంగా బైక్ నడుపుతూ ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలు అయిన వృద్ధుడిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బైక్ పై ఉన్న ఇద్దరి కి కూడా గాయాలు కాగా చికిత్స పొందుతున్నారు. కుమారుడు ఈశ్వర్ బెహేరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## శిథిలావస్థలో టంగుటూరి విగ్రహం



సారవకోట, సెప్టెంబర్ 29 (వార్త): సారవకోట మండల పరిషత్ ఆవరణలో ఉన్న టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహం శిథిలావస్థకు చేరుకుంది. సమితుల కాలంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహంకు చేయి ఒకటి పూర్తిగా విరిగిపోయింది, విగ్రహంకు పలు చోట్ల పగుళ్లు రావడంతో పాటు రంగు వెలిసిపోయింది. ఈ కార్యాలయాలు నిత్యం పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తుంటారు. కానీ విగ్రహం పరిస్థితి పట్టించుకునే దాఖలాలు లేవు.

## బుడితిలో రూపుదిద్దుకుంటున్న దేవతా విగ్రహాలు

సారవకోట, సెప్టెంబర్ 29 (వార్త): సారవకోట మండలంలోని బుడితి గ్రామంలో వివిధ దేవాలయాలలో ఏర్పాటు చేసే దేవతా విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి. బుడితి గ్రామం దేశంలో కంచు, ఇత్తడి పరిశ్రమకు పెట్టింది పేరు. ఇక్కడి కార్మికులు తయారు చేసే కంచు, ఇత్తడి వస్తువులు దేశంలోని పలు రాష్ట్రాలకు వెళ్తుంటాయి. దీంట్లో ప్రత్యేకంగా వివిధ దేవాలయాలలో ప్రతిష్ఠించే దేవతల విగ్రహాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలకు వెళ్తుంటాయి.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పారిశుద్ధ్యం పనులు చేపట్టరూ....!

జలుమూరు, సెప్టెంబర్ 29 (వార్త): జలుమూరు మండలం గుడివాడ పంచాయతీ మహమ్మద్ పురం గ్రామం అపారిశుద్ధ్యానికి నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈగలు, దోమలకు ఆవాసంగా తయారయిందని తెలిపారు. దీంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. ఈ విషయం పై పంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి రోగాల బారిన నుండి కాపాడి పరిష్కార చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## ‘చెత్త సంపద కేంద్రాలపై ఇంత నిర్లక్ష్యమా’



నరసన్నపేట, సెప్టెంబర్ 29 (వార్త): నరసన్నపేట మేజర్ పంచాయితీలో 2013-18 సంవత్సరంలో లక్షల ఖర్చు పెట్టి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని నిర్మాణం చేశామని మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తెలిపారు. సిక్కోలు గోల్డ్ పేరుతో వర్మీ కంపోస్టు తయారుచేసి విక్రయించేవారమన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కనీసం అధికారులైనా పట్టించుకోకపోవడం దారణమన్నారు. ఇప్పటికైనా ఇవి పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## తాగునీటి పైప్ లైన్ లీక్.. : రహదారి పైకి నీరు



నరసన్నపేట, సెప్టెంబర్ 29 (వార్త): నరసన్నపేట మేజర్ పంచాయతీలోని స్థానిక జోగిపేట జంక్షన్ వద్ద సంత తోటకు వెళ్లే రహదారిలో ఆదివారం ఉదయం పైప్ లైన్ లీకైంది. దీంతో నీరు అంతా వృధాగా రహదారిపై పోతుండటంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీక్ కారణంగా స్థానికులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. పంచాయతీ కార్య నిర్వహణ అధికారి ద్రాక్షాయిని దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే మరమ్మతులు చేపడతామని ఆమె స్పష్టం చేశారు.

## నీటి ప్రవాహానికి ఎగిసిపడ్డ చేపలు



పోలాకి, సెప్టెంబర్ 29 (వార్త): పోలాకి మండలం చింతువానిపేట గ్రామంలోని ఆదివారం ఓ పంట కాలువలో ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో కాలువ నుంచి పైకి చేపలు ఎగిసిపడి బయటకు వచ్చాయి. చేపలు బయటకు వచ్చిన విషయాన్ని పరిసర ప్రాంతాలకు తెలియడంతో అక్కడికి భారీగా చేరుకొని వాటిని పట్టుకున్నారు. ఒక్కొక్కరు రెండు, మూడు కేజీల చేపలు పట్టుకున్నామని తెలిపారు.

## కలప అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించండి

నరసన్నపేట, సెప్టెంబర్ 29 (వార్త): కలప అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అటవీ శాఖ అధికారి యాళ్ల సంజయ్ ఆదేశించారు. ఆదివారం ఉదయం నరసన్నపేట మండలంలోని టెక్కలి రేంజ్ పరిధిలో ఉన్న తామరపల్లి కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలు అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలని సూచించారు. సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జగదీష్, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిన్నమల్లిపురం గ్రామంలో సత్యసాయి భజనలు

పాతపట్నం, సెప్టెంబరు 29 (వార్త): పాతపట్నం మండలం చిన్నమల్లిపురం గ్రామంలో శ్రీ సత్యసాయి మందిరంలో ఆదివారం పాలకొండ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి వ్రతాలు భజన ఆధ్యాత్మిక ప్రసంగాలు జరిగాయి. ఈ సందర్భంగా పాలకొండ సత్యసాయి సేవా సమితి ప్రతినిధి ఎన్వీ రమణ మాట్లాడుతూ ఈ కలియుగంలో సత్యం లేదు. ధర్మం లేదు. శాంతి లేదు. ప్రేమ లేదు. ఎక్కడ చూసినా ఈర్ష ద్వేషము అసూయ అహంకారాలతో కూడిన మానవులు ఎక్కువగా ఉన్నారని కనుక మనందరం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు చెప్పిన సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలు కలిగి ఉండాలన్నారు. ఎవరి హృదయముదైతే ఉంటుందో ఎవరి వాక్కు సత్యముతో చేరిఉండునో, ఎవరు శరీరము పరహితమైన కార్యక్రమాల్లో పాల్గొంటారో అట్టివారికి ఈ కలి ప్రభావం ఏమీ చేయగలరని... ఈనాటి మానవునకు సర్వసంపదలు ఉన్నాయని కానీ.. రెండు మాత్రము లేవని స్వామి చెబుతున్నారని అవే శాంతి, ఆనందం ఈ రెండూ కేవలం భగవంతుని దగ్గర మాత్రమే ఉన్నాయన్నారు. ఈ రెండింటి కోసమే మీరు భగవంతుని ధ్యానించాలి పూజించాలన్నారు. స్వామి చెప్పిన అనేక



సూక్తులను ఎన్వి రమణ భక్తులకు వివరించారు. అనంతరం సిహెచ్ శ్రీనివాసరావు దీప మాట్లాడారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన భూములు గిరిజనులకు ఇవ్వాలి

### గిరిజన అభ్యుదయ సంక్షేమ సంఘం డిమాండ్



మందస, సెప్టెంబరు 29 (వార్త): మందస మండలంలోని గిరిజనుల భూములు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణలో ఉన్నాయని ప్రభుత్వ జోక్యం చేసుకుని గిరిజనులకు ఆ భూములు ఇప్పించాలని, గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన అభ్యుదయ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పిడిమందస పంచాయతీ రెవెన్యూ పరిధిలోని కరియాపల్లి గ్రామంలోని గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు గౌరవ అధ్యక్షుడు సవర నారాయణరావు, సవర రామారావు లు మాట్లాడుతూ జిల్లాలో ఐటీడీఏను మన్యం జిల్లా సీతంపేటకు తరలించారని, దీంతో శ్రీకాకుళం జిల్లాలోని గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో తిరిగి ఐటిడిఏను ఏర్పాటు చేయాలని కోరారు. నోడల్ ఏజెన్సీ ను ప్రకటించాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలకు ఇద్దరు ఇంగ్లీష్ ఉపాధ్యాయులను మంజూరు చేయాలని, డిప్యూటీ వార్డెన్ పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తాగునీరు రహదారుల సమస్యలతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.జోగారావు, కోనేరు రమేష్, గిరిజన నాయకులు ఉన్నారు.

# క్రికెట్ పోటీల్లో మందస విద్యార్థుల ప్రతిభ

మందస, సెప్టెంబరు 29 (వార్త): యూటీఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో జరిగాయి. ఈ పోటీల్లో మందస మండలం మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. తమ సమీప ప్రత్యర్థి కొత్తూరు టీం పై అనూహ్యంగా చివరి ఓవర్ లో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించింది. అంతేకాకుండా అక్టోబర్ 4,5,6 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గున్నరమేష్, మందస మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు తెలిపారు. యూటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా కోశాధికారి రవికుమార్ చేతుల మీదుగా విజేతలు బహుమతులు అందుకున్నారు. ఫైనల్ మ్యాచ్లో మాన్ అఫ్ ది మ్యాచ్ కిరణ్ కుమార్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా సాలిన శ్రీహర్ష ఎంపికయ్యారు. జిల్లాస్థాయి విజయం పట్ల మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# లయన్ తెప్పలకు శ్రీ శ్రీ కళావేదిక పురస్కారం

పలాస, సెప్టెంబరు 29 (వార్త): ప్రపంచంలో అతి పెద్ద సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థగా ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 139వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం అనకాపల్లిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలాసకు చెందిన ప్రముఖ రచయిత, నటుడు, జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా .తెప్పల కృష్ణమూర్తి ‘మహోన్నతం మన సంస్కృతి’పై కవితా గానం చేసి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా కృష్ణ మూర్తిని శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శాస్త్రి తదితరులు చేతుల మీదుగా దుశ్శాలువా జ్ఞాపిక, ప్రశంశా పత్రం, పగిడి, పుష్పమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మూర్తికి ప్రమేయం ఉన్న పలు సాహితీ,



సంస్కృతిక, సేవా సంస్థలు ప్రతినిధులు ఎల్ రుద్రమూర్తి ,శివజ్యోతి ,మొరుపల్లి బాబూరావు తదితరులు అభినందనలు తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రహదారిని బాగుచేయరూ...

సీతంపేట, సెప్టెంబర్ 29 (వార్త): మండలంలో జాతపుజగతపల్లిలో రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ప్రభుత్వానికి విన్నవించు కున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా తమ సమస్య తీరడం లేదని వాపోయారు. చేసేది ఏమి లేక తామే స్వయంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.




# పామును మింగిన మరో నాగు పాము

## కాశీబుగ్గ రైల్వే కాలనీలో సంఘటన



పలాస, సెప్టెంబరు 29 (వార్త): మనుషుల్లో ఆధిపత్యంతో ఒకరిపై మరొఒకరు నిత్య పోరాటం జరుగుతుంది.. అది అందరికి తెలిసిందే. అయితే పెద్ద పాము చిన్న పాముపై ప్రతాపం చూపిన ఘటన ఇక్కడ కాశీబుగ్గలో జరిగింది. దీనికి సంబందించిన వివరాలు ఇలావున్నాయి. అందరూ చూస్తుండగానే ఓ భారీ నాగుపాము మరో నాగు పామును అమాంతంగా మింగేసిన ఘటన పలాస రైల్వే కాలనీలో చోటుచేసుకుంది. రైల్వే కాలనీలో ఎస్సీ, ఎస్టీ కార్యాలయం గేటు దగ్గర రెండు పాముల మధ్య భీకరమైన పోరు జరుగుతున్నట్లు రైల్వే పారిశుధ్య కార్మికులు, స్థానికులు గుర్తించారు.వాటిని దగ్గర నుంచి పరిశీలించగా ఒక పామును మరో భారీ నాగుపాము నోట కరిచి మింగేస్తోంది. సుమారు ఐదు అడుగుల గోధుమ నాగు రెండు అడుగులున్న మరో నాగు పామును మింగేస్తున్న ఒళ్లు గగుర్పాటుకు గురిచేసే దృశ్యాన్ని



కనులార్పకుండా చూసిన వారంతా సంభ్రమాశ్చర్యానికి లోనయ్యారు. కోబ్రా జాతి సంతతికి చెందిన సర్పాల మధ్య ఆహార అన్వేషణలో భాగంగా జరిగిన జీవన పోరాటంలో చిన్న పాము పెద్ద పాముకు ఆహారమైంది. ఈ నేచురల్ జియోగ్రాఫిక్ స్నేక్ లను చూసిన వారంతా ఒకింత థ్రిల్లింగ్‌గా ఫీలవుతున్నారు. అయితే భారీ నాగు పాము అక్కడే తిష్ట వేయడంతో అటవీ శాఖాధికారులకు స్థానికులు సమాచారమిచ్చారు. కాశీబుగ్గ అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ ఏ.మురళీ కృష్ణమ నాయుడు ఆదేశాల మేరకు ఈస్టర్న్ గార్డ్ వైల్డ్ లైఫ్ సొసైటీకి చెందిన స్నేక్ క్యాచర్ ఓంకార్ త్యాడి భారీ నాగుపామును పట్టుకుని కోసంగి పురం సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు.

## అధ్వాన్నంగా గడ్డియ్యపేట ఎత్తిపోతల పథకం



నరసన్నపేట, సెప్టెంబర్ 29 (వార్త): నరసన్నపేట మండలంలో జమ్ము, టెక్కలిపాడు తదితర గ్రామాల్లో పరిధిలోని పంట పొలాలకు నీరు అందించేందుకు 2011వ సంవత్సరంలో అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. గడచిన నాలుగు సంవత్సరాలుగా ఈ పథకం నిర్లక్ష్యం కారణంగా మూలన పడింది. పథకానికి ఏర్పాటు చేసిన పంపు హౌస్ ముళ్ళ తీగలతో అల్లుకుపోయి దర్శనమిస్తుంది. దీనికి సంబంధించిన జలవనరుల అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని రైతులు వాపోయారు.

# వెంకటేశ్వరునికి బహుళ ద్వాదశి పూజలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 29 (వార్త): అరసవిల్లి దరిలో గల స్థానిక రమ్య తిరుమల ఆలయంలో ఆదివారం బహుళ ద్వాదశిని పురస్కరించుకొని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కరి రంగనాథ వేణుమాధవాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు విభూది సూరిబాబు పాల్గొన్నారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోగా అర్చకులు వారిపేరిట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ,ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమం లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రతినెల లో ఒకరోజు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు



చెప్పారు అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రూపక్ రెడ్డి లేని లోటు పూడ్చలేనిది



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 (వార్త): మండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కవిరాజు రెడ్డి ధనవతిల తనయుడు రూపేష్ రెడ్డి సంస్మరణ సభ (ఒడిషా పితాతొలి)లో ఆదివారం జరిగింది. ఒడిశా రాష్ట్రం, బెరహంపూర్ ఎం పి ప్రదీప్ పాణిగ్రాహి, చీకటి ఎమ్మెల్యే మనోరంజన్ ద్యాన్ సామంత్రాయ్, ఇచ్ఛాపురం వైసిపి నాయకులు నర్తు నరేంద్ర యాదవ్‌లు పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కార్యక్రమములో వైస్ ఎం పి పి దువ్వు వివేకానంద రెడ్డి, ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ రావు, తులసిగాం సర్పంచ్ ప్రతినిధి ఇసురు తులసిరాం, 12వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి బుడ్డేపు త్రినాధ్ రెడ్డి, ఖగపతి రెడ్డి,చంద్రయ్య,రాజు, నరసింహులు రెడ్డి పాల్గొన్నారు.

# పేద వృద్ధుడికి.. పెద్ద కష్టం

**- దాతలు సాయం చేసి ఆదుకోండి**
**- ప్రమాదంలో గాయపడ్డాం చికిత్స కోసం సాయం**
**- ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు**



శ్రీకాకుళం/సంతబొమ్మళి, సెప్టెంబర్ 29 (వార్త) : రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. వివరాల్లోకి వెళితే ఒరిస్సా రాష్ట్రం పర్లాకిమిడి కి చెందిన బి.గంగాధర్ (60) నాలుగు చక్రాల తోపుడు బండితో వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని కష్టంగా జీవనం సాగించేవాడు. ఈ కుటుంబం పై విధి పగ పట్టింది. ఆ కుటుంబానికి పెద్ద దిక్కైన గంగాధర్ కు రోడ్డు ప్రమాదంలో ఆస్పత్రిలో పడేసింది. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. జరిగిన ప్రమాదంలో గంగాధర కు పొట్ట పై భాగంలో నాలుగు ఎముకలు విరిగి, బలమైన గాయం కావడంతో శ్రీకాకుళం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఆపద కాలంలో ఆదుకుంటున్న ఆరోగ్యశ్రీ ఎన్టీఆర్ వైద్య సేవ వంటి ప్రభుత్వ పథకం పరిమితి దాటి పోవడంతో వైద్యులు వైద్యం నిలిపివేసే పరిస్థితి చోటుచేసుకుంది. గంగాధర్ ది అసలే పేదరికం , వారికి తోడు



అమాయకులైన ఆడబిడ్డ మగ బిడ్డ ఉన్నారు. తన భర్త బతకాలన్న, అమాయకమైన పిల్లలకు 2 పూటలు భోజనం పెట్టలేని దయానియస్థితిలో సాయం చేసే దాతల కోసం, ప్రభుత్వ కోసం గంగాధర్ భార్య , కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంది. నిరుపేద కుటుంబం, భర్తను రక్షించుకునేందుకు డబ్బులు లేక బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యమవుతున్నారు. దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. దాతలు, యువకులు దయతలిచి ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తేనే చికిత్సలు చేయించే పరిస్థితుల్లో ఉన్నామని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మానవతా దృక్పథంతో ఎవరికి చేతనైన సాయం చేసి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోగలరని ఆ కుటుంబం కోరుతున్నారు. గంగాధర్‌కు ఆర్థిక సాయం అందించడానికి ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ : 9182560333 ( సాహుకారి శిల్ప)

## మోడీ మన్ కి బాత్ ప్రసారం

పాతపట్నం, సెప్టెంబర్ 29 (వార్త): పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు మాన్‌కి బాత్ కార్యక్రమన్ని వీక్షించడం జరిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమన్ని దూరదర్శన్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రసంగాన్ని పాతపట్నం మండల కేంద్రంలో సిరిపురం క్యాంప్ కార్యాలయంలో బిజెపి పార్టీ కార్యకర్తలు జిల్లా ఉపాధ్యక్షులు తాడేల భూపతి, లింగాల వెంకటకృష్ణ, పైల భాస్కరరావు, తదితరులు కార్యక్రమాలను పాల్గొని ప్రసంగాన్ని వీక్షించారు.



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవాలి

భామిని, సెప్టెంబర్ 29 (వార్త): బాలికలు ఆత్మ స్థైర్యం పెంపొందించుకోవాలని హెూలీ క్రాస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కరణం ప్రభుదాస్ అన్నారు. ఈ మేరకు లిట్ క్లబ్ బాలికలకలతో సింగిడి కళ్యాణ్ మండపంలో సమ్మిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు విద్యార్థి దశనుండి వారు అందుకున్న విజయాలకు వారికి వారే స్ఫూర్తి పొందాలని మీరు అందుకున్న విజయాలే మిమ్మల్ని స్ఫూర్తి పొందాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మెంటర్స్ పాల్గొన్నారు.



## పెద్దరామలో గ్రామ దేవతకు పూజలు



సీతంపేట, సెప్టెంబర్ 29 (వార్త): పెద్దరామలో గ్రామంలో గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సకాలంలో పండి, ప్రతీ ఇంటా ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ గ్రామ దేవతకు ఆదివాసీ గిరిజనులు పూజలు నిర్వహించడం ఆనవాయితీ.ఊరి పొలిమేరలో ఉన్న గ్రామ దేవతకు గ్రామంనుం డి ప్రత్యేక వంటకాలను చేసి ప్రత్యేక పూజ సామగ్రితో వాహనం (బండి)లో పొలిమేర గుడి వద్దకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిడ్డిక తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి గుంతలు పూడ్చివేత



భామిని, సెప్టెంబర్ 29 (వార్త): బత్తిలి అలికాం రహదారి గుంతలను పూడ్చారు. బత్తిలి పోలీసు ఎస్ఐ డి.అనిల్ కుమార్ వారి ఆదేశాలమేరకు కంకరతో బిల్లుమడ, బ్యారేజి, బత్తిలి, కాట్రగడ్డ వద్ద శని, ఆదివారాల్లో కంకరను వేసి గుంతలను పూడ్చివేశారు.

## 6న సువర్ణాపురంలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

మందస, సెప్టెంబరు 29(వార్త): మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన సువర్ణాపురంలో అక్టోబరు 6న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు తెలిపారు. శ్రీదుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా నిర్వహించే ఈ పోటీల్లో ఒక పాఠశాల, ఒక ట్యూషన్ సెంటర్ నుంచి ఎన్ని టీంలైనా పాల్గొనవచ్చన్నారు. టీంనకు రూ.100లు ప్రవేశరుసుము ఉంటుందని, ప్రశ్నాపత్నం తెలుగు, ఇంగ్లీషులలో ఉంటుందన్నారు. తెలుగు, ఇంగ్లీషు, గణితం, సైన్స్, సోషల్, జీకే, కరెంట్ అఫైర్స్, మైథాలజీలపై సెప్టెంబరు వరకు జరిగిన సిలబస్పై స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. ఈ టెస్ట్‌లో ఎంపిక కాబడిన 12 టీంలకు క్విజ్ నిర్వహించబడుతుందన్నారు. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. అక్టోబరు 5వ తేదీలోగా సాలిన ఆకాష్(6304544011), జుత్తు వెంకటేష్ (6301784081), సాలిన వెంకటేష్(8106031305) నంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## కూలిన కల్వర్టు పరిశీలించిన జనసేన రాజు

ఇఛ్ఛాపురం, సెప్టెంబరు 29 (వార్త): ఇచ్చాపురం మున్సిపాలిటీ నుండి బయటకి వెళ్లిన ప్రధాన రహదారికి చెందిన కాలువ పైపది రోజులు క్రితం కల్వర్టు నిర్మించారు. నాసిరకం పనులుతో నిర్మించడంవల్ల ఆదివారం కూలి పోయిందని ఇఛ్ఛాపురం జనసేన పార్టీ ఇంఛార్జి దాసరి రాజు ఆరోపించారు. ఇది పరిశీలించిన ఆయన దీనికి సంబంధించి అధికారులు కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి వివరణ ఇవ్వాల్సిందిగా కోరారు. పునరావృతం అయితే అధికారులు , కాంట్రాక్టర్లు పైన జనసేన ప్రత్యక్షంగా పోరాడి నిలదీస్తుందని ఆయన హెచ్చరించారు.




### రాష్ట్రపతి అవార్డు గ్రహీత 'శారద'కు

# ఎర్రముక్కాం సంఘం సన్మానం

సోంపేట, సెప్టెంబర్ 29 (వార్త): సోంపేట, మందస మండలాల సరిహద్దు ఎర్రముక్కాం గ్రామానికి సమీపంలో ఉన్న నొల్లూరు గ్రామానికి చెందిన కోడ శారద రాష్ట్రీయ్ శిక్షక్ సన్మాన్ అవార్డును ఈనెల 5న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అందుకున్నారు. భిలాయ్ అమరపాలిలో నివసిస్తున్న కోడ గుమ్మడి బతుకు తెరువు కోసం భిలాయ్‌లో స్థిరపడ్డారు. ఈయన కుమార్తె. కోడ శారదమ్మ భిలాయ్‌లో విద్యాభ్యాసం చేసి ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఖేదామరా ( దుర్గ్ జిల్లా, ఛత్తీస్ ఘడ్)లో గణిత ఉపాధ్యాయురాలిగా పిల్లలకు సేవలు అందిస్తున్నారు. ఈమెకు ఆదివారం భిలాయ్ ఎర్రముక్కాం గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దివ్యాంగ రాలైన శారద ఉపాధ్యాయ వృత్తి పై అంకిత భావంతో, విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా గతంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా అనేక అవార్డులు అందుకున్నారని, పిల్లలకు వినూత్న రీతిలో పాఠ్యాంశాలు బోధించడంలో ఓ ప్రత్యేక శైలి కనబరిచారని, పాఠ్యాంశాలతోపాటు పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు 15 పుస్తకాలు రాసారు. టీచర్స్ డే పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా "రాష్ట్రీయ శిక్షక్ సన్మాన్" పురస్కారం అందుకోవడం తెలుగు సమాజానికి గర్వకారణం అని కొనియాడారు. ఆమె ప్రతిభకు దక్కిన గౌరవం అని పేర్కొంటూ, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఓ తెలుగు మహిళ (వాడబలిజ సామాజిక వర్గం) ఈ స్థాయిలో గౌరవం పొందడం ఇదే ప్రధమం అని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పొట్టి శ్రీనివాసరావు, అంబటి ,పాపారావు, పొట్టి లక్ష్మణ్ పొట్టి లక్ష్మీ నారాయణ, అంబటి రాజు, తదితరులు అన్నారు. ఇంతటి ఘన సత్కారం సొంతం చేసుకున్న శారదమ్మ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అవార్డు గ్రహీత శారద ఈ సంధర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పతి చేతులు మీదుగా అవార్డు స్వీకరించడం ఆనందంగా ఉందని ,దేశ వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి తానొక్కరినే ఎంపిక కావడం , సంతోషంగా ఉందన్నారు. అన్ని రకాలుగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు



అందిస్తూ ,వెన్నుతట్టి ముందుకు నడిపిన తల్లి తండ్రులు ,పెద్ద అన్నయ్య కు అభినందించారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం నా సొంతగడ్డ అయినప్పటికీ ఆ గ్రామంతో తనకు పెద్దగా పరిచయం లేదని, అయినప్పటికీ భిలాయ్ లో ఉంటున్న ప్రవాసాంధ్ర తెలుగు సంఘాలు నుంచి సన్మానాలు అందుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేస్తూ ,తన సమీప గ్రామస్తులు ఎర్రముక్కాం సంఘం భవనం ( ఖుర్చీపారా ,నక్కాముల్లా ) చేసిన సన్మానం జీవితంలో మరిచిపోలేనిదని అంటూ సంఘీయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, పొట్టి జోగారావు ( అడ్వైజర్ ),పొట్టి లక్ష్మీ నారాయణ ( డాన్) పిచ్చుక సత్యనారాయణ ,గోవింద ,జేజేశ్వరరావు ,బడె గోపాల్, రట్టి కూర్మారావు ,రిక్క బాలరాజు ,బైపల్లి లక్ష్మణ్ బైపల్లి రవి తదితరులు పూలమాలలుతో ఘనంగా సత్కరించారు.

# జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలి

### ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాని, నారాయణ



పలాస, సెప్టెంబర్ 29 (వార్త): జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాలని, సమాజానికి మేలు చేసే వార్తలే గుర్తింపునిస్తాయని అభ్యుదయ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి గౌరవ అధ్యక్షులు వంకల రాజారావు, విశ్వేశ్వర నాని, ఎన్ నారాయణలు కోరారు. మేరకు ఆదివారం కాశీబుగ్గలోనే ప్రెస్ క్లబ్ విస్తృతస్థాయి జర్నలిస్టు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమానికి ప్రభుత్వం సహాయం చేయాలని, అలాగే చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని పత్రికలకు అక్రిడేషన్ సౌకర్యం కలిగించాలని సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అంతేకాకుండా అక్షరము ఆయుధమని, అలాంటి అక్షర ఆయుధాలైన అక్షరాలను అవినీతిపై గురి పెట్టాలని కోరారు. ప్రజల కోసం అనునిత్యం జర్నలిస్టులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు నందేడి చంద్రరావు, కోశాధికారి ఈశ్వర పాత్రో, సహాయ కార్యదర్శి నల్ల అశోక్, ఉపాధ్యక్షులు దట్టి అనంత కుమార్, బి తిరుమలరావు ,సీనియర్ జర్నలిస్ట్ కొండా అప్పారావు, తలగాన వెంకటరమణ, యోగి, మురళి పాల్గొన్నారు.

# జానపద నృత్య పోటీల్లో వినోద్‌కు ప్రథమ స్థానం

పలాస, సెప్టెంబర్ 29 (వార్త): జిల్లా స్థాయి జానపద నృత్య ప్రదర్శనలో మద్దిల దిలీప్ ప్రథమ స్థానం దక్కింది. జిల్లా జానపద నృత్య పోటీల్లో నిర్వహించిన జానపద పోటీలలో విజేతగా నిలిచారు. కళాకారుడు దిలీప్ జెస్సి ఈవెంట్స్ ద్వారా జానపద కళా ప్రదర్శనలు ఇస్తున్నాడు.జిల్లా స్థాయి యువజనోత్సవాలలో నిర్వహించిన జిల్లా జానపద నృత్య పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసికున్న జెస్సి ఈవెంట్స్ జానపద కళాకారుడు పలాస మండలం బొడ్డపాడుకు చెందిన మద్దిల దిలీప్. అలాగే రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో కూడా పాల్గొనడానికి అర్హత సాధించడం జరిగింది. ఈ కళాకారుడికి జెస్సి ఈవెంట్స్ మేనేజర్ అలాగే మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీ రావు ఆ కళాకారునికి అభినందనలు తెలిపారు.




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413